# గులాబీ సైనికులు.. సభకు తరలిరండి



బీఆర్ఎస్ భవన్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



ఫతేనగర్ డివిజన్ బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కార్పొరేటర్ పండాల సతీశ్ గౌడ్



వాల్‌పోస్టర్‌ను అంటిస్తున్న ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ నరసింహ యాదవ్

మియాపూర్ : ఈ నెల 27 న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ శ్రేణులు, అభిమానులు, తరలి రావాలని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ భవన్‌లో శనివారం నిర్వహించిన సన్నాహక సభకు నియోజకవర్గంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీశ్రేణులు హాజరయ్యారు కాంగ్రెస్ సర్కార్‌కు గుణపాఠం నేర్పించాల్సిన అవసరం ఉందని, ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి విధ్వంసం సృష్టిస్తున్నారని నాయకులు మండిపడ్డారు. పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు అవుతున్న సందర్భంగా స్వరాష్ట్ర ఉద్యమంతోపాటు ఎన్నో విజయాలను నమోదు చేసుకున్నదన్నారు. మరోమారు తమ సత్తాను నలుదశలా వ్యాపింప చేసేందుకు తరలిరావాలన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ సభ విజయవంతంపై చేసిన దిశా నిర్దేశాన్ని నియోజకవర్గంలో ప్రతి గడపకు తీసుకు వెళతామని వారు ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు, కొమిరిశెట్టి సాయిబాబా, ముఖ్య నాయకులు వాలా హరీశ్‌రావు, మారబోయిన రవియాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఎర్రబెల్లి సతీశ్ రావు, శ్రీకాంత్ ముదిరాజ్, గొట్టిముక్కల పెద్దభాస్కరరావు, మాచర్ల భద్రయ్య, అల్లావుద్దీన్, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రోజా, గోపు శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, వెంకట్రావు, వెంకటేశ్ యాదవ్, మల్లేశ్, మల్లారెడ్డి, సలీం, సాయి గౌడ్ పాల్గొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

బాలానగర్ : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలని ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం హస్మత్‌పేట పెద్దమసీద్ రోడ్డులో వాల్‌పోస్టర్లను గోడలకు పార్టీ శ్రేణులతో కలిసి అతికించారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయడమే బీఆర్ఎస్ ప్రధాన ఉద్దేశం అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ ప్రజలను చైతన్య పరచడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని తెలిపారు. హామీలను నెరవేర్చలేని కాం గ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీ నాయకుడు సయ్యద్ ఎజాజ్, డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, ప్రధాన కార్యదర్శి మేకల హరినాథ్, సీనియర్ నాయకులు గడ్డం నర్సింగ్ రావు, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, బాలరాజ్, మక్కల సత్యనారాయణ, ఇమ్రాన్, సరోజ, సంతోషి, హఫీజ, పద్మ, కమల, అశోక్, రాజుగౌడ్ పాల్గొన్నారు.

**ఫతేనగర్‌లో..** ఫతేనగర్ డివిజన్ భగత్ సింగ్ పార్కులో బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశానికి కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ హాజరయ్యారు. పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హామీలు అమలు చేయలేక డీలా పడిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండ కట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు కే రాములు, కన్నయ్య, సుధాకర్ రెడ్డి, భాగయ్య, సముద్రాల శ్రీకాంత్, సాయినాథ్ గౌడ్, శశి, సురేందర్ నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిల్పారామంలో బెంగాలీ నూతన సంవత్సర వేడుకలు



కొండాపూర్ : మాదాపూర్‌లోని శిల్పారామంలో శనివారం బెంగాలీ నూతన సంవత్సర పురస్కరించుకొని ఉత్తరన్ భంగియా సమాజ్ బెంగాలీలు 'పోలియా బైశాఖ్' బెంగాలీ పండుగను నిర్వహించుకున్నారు. బెంగాలీ పాటలకి అనుగుణంగా సంగీత, నృత్యాలను ప్రదర్శించారు. సమాజ్ ప్రెసిడెంట్ డాక్టర్ చిరంజీత్ గజోశ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు.

## అద్దంకి దయాకర్‌పై ఫిర్యాదు



జగద్గిరిగుట్ట పీఎస్‌లో ఫిర్యాదు చేస్తున్న నాయకులు

జగద్గిరిగుట్ట : ఈడీ కార్యాలయం వద్ద ధర్నాలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రధానమంత్రి మోడీ పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని బీజేపీ నాయకులు అన్నారు. అద్దంకి దయాకర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రాత్రి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ నరసింహను కలిసి ఫిర్యాదు పత్రాలు అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అద్దంకిపై చర్యలు తీసుకోకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్ ప్రాంత బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



కేపీహెచ్‌బీ కాలనీ : సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో బోయిన్‌పల్లికి చెందిన కలిచట్టు నాగేందర్‌కు రూ.1,15,000 చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యం తో వైద్యశాలలో చేరిన పేదలకు సాయం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలి



బాలానగర్ : అర్హులందరికీ రేషన్‌కార్డులివ్వాలని బాలానగర్ డిప్యూటీ తాసిల్దార్ శృతికి ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్ విజ్ఞప్తి చేశారు. శనివారం అస్మాత్ పేట అంజయ్య నగర్ కమ్యూనిటీ హాల్లో వెరిఫికేషన్ కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ తాసిల్దార్‌తో చర్చించారు.

## నమ్మకం వచ్చే వరకు నేర్చుకోవాలి



డ్రైవింగ్ స్కూల్ యజమానులకు ప్రశంసాపత్రాలు అందజేసిన సీఐ గడ్డం మల్లేశ్

జీడిమెట్ల : వంద శాతం డ్రైవింగ్ వచ్చిందని నమ్మకం వచ్చేంత వరకు నేర్చుకుంటే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేశ్ అన్నారు. శనివారం జీడిమెట్ల పీఎస్ పరిధిలో ఉన్న డ్రైవింగ్ స్కూల్ యజమాలతో ఎలాంటి మెలకువలు నేర్పుతున్నారో అడిగి తెలుసుకున్నారు. వారం రోజులు నేర్చుకొని రోడ్లమీదకు రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు. సిబ్బందిలో డ్రైవింగ్ రానివారికి నేర్పించడంతో పీఎస్‌లో కానిస్టేబుల్స్ డ్రైవింగ్ చేసే పరిస్థితిలో ఉన్నారన్నారు. కార్యక్రమంలో డీఐ కనకయ్య, ఎస్సైలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



దుండిగల్ : జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయినా సమస్యలను పరిష్కరించకుండా పక్కన పెట్టిందని ధ్వజమెత్తారు. ఇంకా నిర్లక్ష్యం చేస్తే పోరాటం తప్పదని హెచ్చరించారు. శనివారం టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తృతీయ మహాసభ సూరారంలోని వీఐపీ గార్డెన్లో జరిగింది. కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు గడ్డమీది అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు. కనీసం కొత్త అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఇండ్ల స్థలాల విషయంలో చేతులెత్తేసిందన్నారు.



## తృటిలో తప్పిన పెను ప్రమాదం

శేరిలింగంపల్లి : సాయంత్రం కురిసిన వర్షంతో గోపనపల్లి ప్రాంతంలో ప్రధాన రహదారిపై 33 కేవీ విద్యుత్ టవర్స్ ఒక్కసారిగా పక్కకు వరిగాయి. వాహనాలు అటుగా రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. శనివారం సాయంత్రం ఈదురు గాలులతో కురిసిన వర్షానికి గోపనపల్లి నుంచి గోపనపల్లి తండాకు వెళ్లే ప్రధాన రహదారిపై ఈ ప్రమాదం చోటు చేసుకోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. గోపనపల్లి ప్రాంతంలో విద్యుత్ సరఫరా పూర్తిగా స్తంభించిపోయింది. సమాచారం అందుకుని ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించిన రంగారెడ్డి జిల్లా జోన్ చీఫ్ ఇంజినీర్ పాండ్యా, ఉన్నతాధికారులు వెంటనే పనులు చేపట్టి రెండు గంటల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు.



## సమస్యల పరిష్కారానికి కృషి

అల్లాపూర్ : కాలనీల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తామని కార్పొరేటర్ సబిహా బేగం అన్నారు. శనివారం రామారావునగర్ శ్మశాన వాటికలో రూ. 25 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో రూ. కోట్లతో అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగుల సత్యం, వెంకటయ్య యాదవ్, మక్సూద్, ముక్తార్, మన్సూర్, రామ్ రెడ్డి, ఆవుల సంజీవ, మన్జూర్, వెంకటరమణ, అక్రమ్, శేషారావు, రాజు చారి, ఖాజా, సాంబశివ, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# వజూఖాన పనులు ప్రారంభం




మూసాపేట : మూసాపేటలోని జామా మసీదులో మసీదు కమిటీ ప్రెసిడెంట్ ఎండీ మహమ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ విచ్చేశారు. మసీదులో నూతనంగా నిర్మించనున్న వజూఖాన పనులను ప్రారంభించి ప్రార్థనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో హజ్రత్ నమాతుల్లా ఖాద్రి, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, షరీఫ్, మహమ్మద్ కుర్షిత్, అజీజ్, చున్ను, నసీరుద్దీన్, దస్తగిరి, నజీర్, హుస్సేన్, గౌస్, షఫీ పాల్గొన్నారు.





## రక్తదానం చేయాలి

మియాపూర్ : ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర యూత్ విభాగం ఆధ్వర్యంలో తలసేమియా ఉన్నలచిన్నారుల కోసం రక్తదాన శిబిరాన్ని మాధవరం నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొని రక్తదాతలకు సర్టిఫికెట్లను అందజేశారు. 4000 యూనిట్లను సేకరించి చిన్నారులను ఆదుకున్నందుకు వారిని అభినందించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ కాపర్తి నాగరాజు, ఉప్పల శ్రీనివాస్ గుప్తా, నవీన్, అజిత్, శివ పాల్గొన్నారు



కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లిలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు (రాజు) జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం వీఎన్‌ఆర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ పాల్గొని.. వడ్డేపల్లి రాజేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కూకట్‌పల్లి జర్నలిస్టుల మ్యాక్ సొసైటీకి రూ.25 లక్షల ఆర్థిక సహాయం చెక్కును జర్నలిస్టు సంఘం నేతలకు అందజేశారు. పేద మహిళలకు కుట్టు మిషన్లు.. పారిశుధ్య కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. పరువురు బిజెపి పార్టీ నేతలు, కాలనీలు, బస్తీల అసోసియేషన్ నేతలు వడ్డేపల్లి రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## రాష్ట్రపతి పాలన విధించాలి



దుండిగల్ : బెంగాల్‌లో హిందువులపై వ్యవస్థీకృతంగా దాడులు జరుగుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ద్వారా విశ్వ హిందూ పరిషత్ విజ్ఞప్తి చేసింది. శనివారం మహంకాళి విభాగ్ కార్యదర్శి నాగిశెట్టి శేషారావు ఆధ్వర్యంలో డాక్టర్ ఎమ్ఆర్ఎస్ రాజు, కె.సత్యనారాయణ మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డిను కలిసి వినతి పత్రం అందించారు.

## రోడ్లకు మరమ్మతులు



కేపీహెచ్‌బీ కాలనీ : కేపీహెచ్బీ కాలనీలో దెబ్బతిన్న రోడ్లను బాగు చేస్తున్నట్లు కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు అన్నారు. శనివారం సర్దార్ పటేల్ నగర్, ఎన్ఆర్ఎస్ఏ కాలనీలలో సీసీరోడ్డు మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. 7వ పేజ్‌లోని దోభీఘాట్ వద్ద బోర్‌వెల్ పనులు పరిశీలించారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, డీఈ శంకర్, ఏఈ సాయిప్రసాద్, వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు సమృద్ధిగా తాగునీరు అందించాలి



కేపీహెచ్‌బీ కాలనీలో సమస్యపై స్థానికులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, జలమండలి జీఎం ప్రభాకర్ రావు

కేపీహెచ్‌బీ కాలనీ : ప్రజలకు సరిపడా తాగునీటిని సరఫరా చేసిన తర్వాతనే.. నల్లాలకు బిగించిన మోటార్లను తొలగించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కేపీహెచ్‌బీ కాలనీలో తాగునీటి సరఫరా ఇబ్బందులపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయగా.. శనివారం జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ సరఫరా తీరును పరిశీలించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ..గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉండేవని, మరల ఇప్పుడు సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్లలో ఏనాడూ నీటి కొరత రాలేదని ప్రజలకు ప్రతిరోజు నీటిని అందించామని తెలిపారు. నేడు అధికారులు ఎందుకు నీటిని సరఫరా చేయలేకపోతున్నారో అర్థం కావడం లేదన్నారు. కలుషిత నీటి సమస్యలు పెరిగాయని, లో ప్రెషర్‌తో సరఫరా వల్ల వినియోగదారులు మోటర్లు బిగించాల్సి వస్తుందని, మోటార్లను తొలగిస్తూ అక్రమంగా కేసులు పెడుతూ ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. వాణిజ్య అవసరాల కోసం మోటార్లను పెడితే తొలగించాలని కోరారు. ౦ మోటర్లు పెట్టిన పేదలను ఇబ్బంది పెట్టొద్దని అధికారులను కోరారు. గత 10 ఏండ్ల లో మెరుగైన వాటర్ ట్యాంకర్‌ను నిర్మించి, పైప్‌లైన్ వ్యవస్థను పునరుద్ధరించడం జరిగిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల చెరువులు ఎండిపోయాయని, ద్వారా నీటి సమస్యలు పెరిగాయి అన్నారు. ప్రభుత్వం ఏనాడు సమీక్ష నిర్వహించడం లేదని, పరిపాలన లోపం వల్లే నగరంలో నీటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బంది కలిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని.. జలమండలి కార్యాలయాల ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు. గతంలో నీటి కోసం బిందెలతో యుద్ధాలు జరిగేవని నేడు అదే పరిస్థితి రావడం బాధాకరం అన్నారు. కార్యక్రమంలో కో -ఆర్డినేటర్ సతీశ్ ఆరోరా, వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, జలమండలి జీఎం. ప్రభాకర్ రావు, మేనేజర్లు పాల్గొన్నారు



దుండిగల్ : నేర నియంత్రణకు, నేరస్తులను పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్ కుమార్ అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లి లోని ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీలో ఏర్పాటుచేసిన 100 సీసీ కెమెరాలు శనివారం సాయంత్రం ఆయన మేడ్చల్ జోన్ అదనపు డీసీపీ సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస రావు, బాచుపల్లి సీఐ ఉపేందర్, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.



బాలానగర్ : అంబికా కాలనీ వాసుల సమస్యలు పరిష్కరిస్తానని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. వినాయక నగర్‌లోని ఆయన కార్యాలయంలో కాలనీ వాసులు కార్పొరేటర్‌కు తాగునీటి సరఫరా, లోప్రెషర్ సమస్య వివరించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

## ఆర్ట్ గ్యాలరీలో ఆకట్టుకున్న చిత్ర ప్రదర్శన



కొండాపూర్ : సంస్కృతి, జీవన విధానాలను తెలియజేసే చిత్రాలతో మాదాపూర్‌లోని చిత్రమై స్టేట్‌ఆర్ట్ గ్యాలరీలో కళాకారుడు పల్లె సన్నీ ఏర్పాటు చేసిన సోలో ఫొటోగ్రఫీ ఎగ్జిబిషన్ ఆకట్టుకున్నది. ప్రదర్శనకు పొన్నం రవిచంద్ర, తిరువూరి, పసునూరి రవీందర్ లు అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం ప్రదర్శనలో ఉంచిన ఫోటోగ్రఫీని తిలకించారు. సంస్కృతి, సంప్రదాయాలతో పాటు జీవన విధానాలను ప్రతిబింబించేలా చిత్రాలు ఉన్నాయంటూ సన్నీని అభినందించారు. ప్రదర్శనలో 40 చిత్రాలు, ఈనెల 22వ తేదీ వరకు ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## సర్వేజనా ఫౌండేషన్ లోగో ఆవిష్కరణ

సర్వేజనా ఫౌండేషన్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం శనివారం గచ్చిబౌలి లోని ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డి సర్వేజనా ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు, సినీ నటుడు మాగంటి మురళీమోహన్ , సర్వేజనా ఫౌండేషన్ సీఈఓ డాక్టర్ బి. జనార్దన్ రెడ్డి, చైర్మన్ డాక్టర్ గురవారెడ్డి, వైస్ చైర్మన్ రాము ఎలమంచి, బోర్డు సభ్యులు రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏకే ఖాన్, కిషోర్ సేతురామన్, ఉమా చిగురుపాటి, డాక్టర్ ఆదర్శ్ అన్నపురెడ్డి, డాక్టర్ కుషాల్, డాక్టర్ దివాకర్ రెడ్డిలతో పాటు రామ్ మంజీరి వంశీ భాస్కర్, జయరామన్ తదితరులు పాల్గొన్నారు.

- శేరిలింగంపల్లి

## అనుమతులకు విరుద్ధంగా ..



దుండిగల్ :నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ప్రగతి నగర్‌లో ఓ బిల్డర్ చేపట్టిన సెల్లార్ తవ్వకం సమీప ఇంటి యజమానులకు ప్రాణసంకటంగా మారింది. ఇదేంటని బాధితులు అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో బాధితులు బాచుపల్లి పోలీసులు, మున్సిపల్ అధికారులను ఆశ్రయించారు. వివరాలలోకి వెళ్లితే..ప్రగతి నగర్‌లోని ప్లాట్ నం.941లో సుబ్బారావు, ప్లాట్ నం. 943 లో ఎం. నారాయణ రావు కొన్నేండ్లుగా నివాసం ఉంటున్నారు. వీరిద్దరి మధ్యలో గల ప్లాట్ నం. 942 ను అవిఘ్న కన్‌స్ట్రక్షన్ పేరుతో ఓ బిల్డర్ ఈ మధ్య కొనుగోలు చేసి 200 చదరపు గజాల స్థలంలో కన్‌స్ట్రక్షన్ చేస్తున్నాడు సదరు బిల్డర్ ఎలాంటి చట్ట బద్ధమైన నిబంధనలు పాటించకుండా సెల్లార్ తవ్వకం మొదలు పెట్టాడు. కన్‌స్ట్రక్షన్ సైట్‌కి ఎలాంటి సెల్లార్ తో కూడిన పర్మిషన్ లేకున్నప్పటికీ తవ్వాడు. పక్క ఇండ్లకి డ్యామేజ్ ఏర్పడింది. పక్క ఇంటి ప్రహరీ కూలాయి.ప్రమాద ఘటనపై సదరు బిల్డర్ స్పందించక పోవడంతో బాధితులు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం,బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.న్యాయం చేయాలని కోరుతున్నారు.సదరు బిల్డర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## అనుమానాదాస్పద స్థితిలో..

కేపీహెచ్‌బీ కాలనీ : అనుమానాదాస్పద స్థితిలో గృహిణి మృతిచెందిన ఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట రోడ్డులో నివాసం ఉండే పుప్పాల సుజాత (30)ను భర్త లక్ష్మణ్ అంబులెన్స్‌లో రాందేవరావు వైద్యశాలకు తీసుకెళ్లారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించి సీపీఆర్ చేస్తున్నారు. ఇంతలో భర్త లక్ష్మణ్.. వాష్‌రూంకు వెళ్తున్నాను అని చెప్పి వెళ్లి ఆచూకీ లేకుండా పోయాడు. ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ ఉన్నది. వైద్యశాల నిర్వాహకులు కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ సమాచారం అందించడంతో ..పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.